# పంబ కథ

శ్రీనాధులవారు రచించిన గ్రంథాల్లో పంబ కథ గురించి ప్రస్థావన ఉందని చెబుతారు. కానీ ఆధారాలు లేవు. ఇందులో నలుగురు కళాకారులు ఉంటారు. (1) తిత్తివాయించే ఆయన (తిత్తిని గొర్రె చర్మంతో చేస్తారు) (2) హార్మోనియం (3) డోలక్ (4) కర్రకు అందెలు కట్టుకుని కథకుడు కథ చెబుతూ ఉంటాడు. ఎర్రబట్టలు, కాళ్లకు గజ్జెలు, నడుంకట్టు ధరిస్తారు.

**వీరు చెప్పే కథలు :**

అంకమ్మకథ, మాంధాతకథ, రేణుకాంబ పుట్టుక, రేణుకా కళ్యాణం, అహల్య కళ్యాణం, కృష్ణ భాగవతం

పంబ కథ కార్యక్రమాలు గ్రామాలు మరియు పట్టణాలలో అంకమ్మ పండుగ, మద్దిరావమ్మ పండుగ, మారెమ్మ పండుగ, మహాలక్ష్మీ అమ్మవారి పండుగ, పోతురాజు పండుగలప్పడు ఏర్పాటు చేస్తారు. క్రతువులని చేస్తారు. 5 రోజులు లేక 10 రోజులు కథ చెప్పించుకొని గ్రామస్థులు సంభావనలు, బియ్యం కథకులకు ఇస్తారు.

వీరు మాల కులస్థులు. తాతల నుంచి ఈ కళ వీరి కుటుంబంలో వస్తుంది. ఈ కథలు విని చెప్పినవో లేక చేత్తో వ్రాసుకొన్న కథలు ఉన్నవి. ప్రచురిత గ్రంథాలేవి లేవు.

కృష్ణా జిల్లాలో ఈ కథ చెప్పేవారు 5 బృందాలు ఉన్నవి. చుట్టు ప్రక్కల జిల్లాలలో కూడా ఈ బృందాలు ఉన్నాయి.